42

# తిలకించి, ఆలకించి, మరియు నేర్చుకో

## (13:1-10)

13వ అధ్యాయం యొక్క ప్రాథమిక ఉద్దేశం రెండు జీవులను పరిచయం చేయడం: సముద్ర మృగము, భూ మృగము. ఈ రెండును ఘటసర్పము యొక్క హితులు. ఆ ఘటసర్పము 12:9లో సాతానని తేటగా గుర్తించబడింది. 18 వచనాల్లోని 15 వచనాలలో ఈ జీవుల యొక్క నాశనం చేయగల శక్తియు, మరణకరమైన వాటి ఉద్దేశాలపై కేంద్రీకరించాయి – ఈ భాగము భీతికొల్పునదిగాను, ముంచివేయునదిగాను కన్పిస్తుంది. ఆది క్రైస్తవులకును, (మనకును) సహాయపడడానికి ప్రతి మృగానికి సంబంధించిన చర్చ ముగించినతోడనే దేవుడు ఒక చిన్న గమనికను జతచేశాడు (13:9, 10, 18).

మొదటి మృగం పరిచయం చేయబడిన తరువాత, "ఎవడైనను చెవిగలవాడైతే వినునుగాక" అని మనం చదువుతాం (9 వ.). 2, 3 అధ్యాయాల తరువాత మనం ఈ హెచ్చరికను యిప్పటివరకు వినలేదు. అక్కడైతే ఏడు సంఘాలకు వ్రాయబడిన ప్రతి లేఖ తరువాత ఈ హెచ్చరిక కన్పించేది. శ్రద్ధగా విని, వివేచించి, గ్రహించుడని చేసిన విన్నపమది.

ప్రపంచ సంబంధమైన విద్యలో "మూడు R"లు ప్రాముఖ్యమైనట్టు,[1] ప్రకటన, 13 చదవడంలో "మూడు L"లు ప్రాముఖ్యమైయున్నాయి: "Look" [తిలకించు], "listen" [ఆలకించు], మరియు "learn" [నేర్చుకో]. సింబాలిజంను తిలకించు, గూఢమైన సందేశాలను ఆలకించు, దేవుని పాఠాలను నేర్చుకో. 13వ అధ్యాయంలో మొదట కొన్ని వచనాలను మనం పరిశీలిస్తుండగా, ఏమి నేర్చుకోవాలని దేవుడు నిన్ను కోరుతున్నాడో వాటిని కనుగొనడానికి ఈ "మూడు" విషయాలను మనస్సులో ఉంచుకో.

### పాఠం ఒకటి: అపవాది మానవ ఏజెంట్లను వాడుకుంటాడు

"దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసును గూర్చి సాక్ష్యమిచ్చుచు ఉన్నవారైన ఆమె సంతానములో శేషించినవారితో యుద్ధము చేయుటకై" ఘటసర్పము ఉద్దేశించినట్లు 12వ అధ్యాయం తెలిపింది (17 వ.). వాడు దీన్ని ఎలా చేయ సంకల్పించాడో 13వ అధ్యాయం తెలుపుతోంది: తన ఉద్దేశాల నెరవేర్పు కొరకు మానవ ఏజెంట్లు ద్వారా కార్యం జరిగిస్తాడు.

ఈ పాఠంలో 1నుండి 10 వచనాలు చదివి, ఆ ఏజెంట్లలో మొదటిదానిని గూర్చి తెలిసికొందాం. తరువాత పాఠములో 11నుండి 18 వచనాలవరకు దృష్టి నిలుపుదాం. అక్కడ మనం రెండవ ఏజెంటును చూద్దాం: భూ మృగం. ఈ జంతువులవైపు మనం కన్నులు తిప్పక ముందు, సాతాను తన ఉద్దేశాలను నెరవేర్చుకొనడానికి ఏజెంట్లను ఉపయోగించుకుంటాడని నొక్కి చెప్పగోరుతున్నాను. మరి ప్రత్యేకంగా, మానవ ఏజెంట్లను వాడు వాడుకుంటాడు.

మన తరువాత పాఠంలో, ప్రకటనలో బహుగా దిగ్ర్భమ కలిగించే వచనంగా వ్యాఖ్యాన కర్తలు భావించే వచనాన్ని మనం ఎదుర్కొంటాం: "ఆరువందల అరువదియారు" అనే గూఢమైన వర్ణనతో 13:18 ఉంది. "అది ఒక మనుష్యుని సంఖ్యయేనని" రచయిత తెలిపిన మాటలను పాఠకులు పట్టించుకోనట్టు కన్పిస్తారు. అది మృగము యొక్క సంఖ్య కాదు; అది కొమ్ములును, ఒక తోకయు, ఎర్రని లైట్స్‌గల దయ్యం సంఖ్య కాదు; మానవాతీతుని సంఖ్య కాదు; కాని అది "మనుష్యుని సంఖ్యయే." గ్రీకులో "a" గాని "an" గాని లేనందున, "అది మనుష్యుని సంఖ్యయే" లేక "మానవ జాతి" సంఖ్యయే అని తర్జుమా చేయవచ్చు. అది "మనుష్యుని సంఖ్య" అని NIV అంది. "అది మానవ సంఖ్య" అని RSV అంది.

13వ అధ్యాయం మనం చదవడంలో, మానవ ఏజెంట్ల ద్వారా అపవాది పని చేయడాన్ని మనం చూస్తాం.[2] యోహాను దినాల్లో, క్రైస్తవులను వాడు రోమా అధికారుల ద్వారా బాధించాడు. నేడైతే, మనం అనుదినం సంధించే జనుల ద్వారా వాడును తన అపవాది సహాయకులును దాడి చేస్తారు. ప్రభువైన యేసు తన శిష్యులను పంపినప్పుడు, దయ్యాలను గూర్చి హెచ్చరిక చేయలేదు, "మనుష్యులను గూర్చి జాగ్రత్తపడుడి" అని వారిని హెచ్చరించారు (మత్తయి 10:17).

"ఎవడైనను చెవిగలవాడైతే వినును గాక" (13:9).

## రెండవ పాఠం: భయపెట్టడాన్ని అపవాది ప్రయోగిస్తాడు (13:1, 2)

దృశ్యాన్ని మనస్సులోనికి తెచ్చుకో: "క్రూరమృగము[3] సముద్రములోనుండి పైకి వచ్చుట చూచితిని" (1బి వ.). ఈ సందర్భంలో, సముద్రమనేది నిండుగానున్న నెమ్మదిలేని మానవ జాతికి ప్రాతినిధ్యం యివ్వవచ్చు (1వ వచనాన్ని 17:1, 15లతో పోల్చి చూడు; యెషయా 60:5 చూడు). దిక్సూచి యొక్క ప్రతి దిశనుండి "బలమైన గాలులచే కొట్టబడుతు తన అలలను గాలిలోనికి ఎగురగొట్టుతు"; "ఘర్జించుచున్న సముద్రాన్ని" మనం దృష్టించ వలసియుంటుంది.[4]

యోహాను కనిపెట్టుతుండగా, గలిబిలిగానున్న నీళ్లలోనుండి ఒక భయానకమైన మృగము వెలుపలికి వచ్చింది. మొదట, నురుగలో గుండ దాని తలలు పైకి వచ్చాయి, తరువాత దాని దేహం వచ్చింది:

> మరియు పది కొమ్ములును ఏడు తలలును గల యొక క్రూర మృగము సముద్రములోనుండి పైకి వచ్చుట చూచితిని. దాని కొమ్ములమీద పది కిరీటములును దాని తలలమీద దేవదూషణకరమైన పేళ్లును ఉండెను. నేను చూచిన ఆ మృగము చిరుతపులిని పోలియుండెను. దాని పాదములు ఎలుగుబంటి పాదములవంటివి, దాని నోరు సింహపు నోరువంటిది ... (1, 2ఎ వచనాలు). (పేజీ 24 చూడు.)


11వ అధ్యాయంలో మనం కొంచెంసేపు కలిసికొన్న మృగం యిదే. అగాధంలోనుండి పైకి వచ్చి ఆ యిద్దరు సాక్షులను చంపిన దిట్టయైన జీవి యిదే (7 వ.). 13వ అధ్యాయంలో మృగం తిరిగి అగాధంలోనుండి వచ్చినట్టు చిత్రింపబడుతుంది (17:3, 7, 8). కొన్నిసార్లు అగాధంనుండి, కొన్నిసార్లు సముద్రంలోనుండి ఆ జంతువు వచ్చినట్టు చెప్పినంత మాత్రాన అంతగా దాన్ని పట్టించుకోనక్కరలేదు: (1) గ్రీకులో ఉన్న పాత నిబంధనలో "అగాధము" అనేది మహా సముద్రాల[5] లోతులలోనుండి అనే భావాన్ని యిస్తుంది. ("డీప్" అగాధమని పాత నిబంధనలో సాధారణంగా తర్జుమా చేయబడింది.) "అగాధము," "మహా సముద్రము" అనే భావాలకు దగ్గర సంబంధం ఉంది. (2) ఇది కేవలం సింబాలిజం అని మాత్రమే – సింబాలిజం కొంత మార్పు అటు యిటుగా ఉంటుంది.

మిగిలిన గ్రంథమంతటిలో సముద్ర మృగము కేవలం "మృగమనియు," వానితో పాలివాడు, భూ మృగము, "అబద్ధ ప్రవక్త" అనియు పిలువబడ్డారు. (16:13; 19:20; 20:10లను చూడు.) గనుక ఈ పేర్లను నేను ఆయా సమయాల్లో వాడతాను.

ఈ మృగము యొక్క వర్ణనను చదువుతుండగా, Mary Shelley's ఖ్యాతిగాంచిన "Frankenstein's monster" అనే నవలులోని భయంకరమైన బొమ్మ జ్ఞాపకం వస్తుంది.[6] మృత దేహాలు ముక్కల తునకలతో అది చేయబడింది. ప్రవక్తయైన దానియేలు దర్శనములో చిత్రింపబడిన నాలుగు జీవుల కలిసిన కట్టగా ప్రకటన 13లోని మృగముంది (దానియేలు 7:2–27). దానియేలు దర్శనపు వర్ణననుండి కీలకమైన పద ప్రయోగాలు యిక్కడ ఉన్నాయి:

> ... రాత్రియందు దర్శనములు కలిగినప్పుడు నేను తేరిచూచుచుండగా ఆకాశపు నలు దిక్కులనుండి సముద్రముమీద గాలి విసరుట నాకు కనబడెను. అప్పుడు నాలుగు మిక్కిలి గొప్ప జంతువులు మహా సముద్రములోనుండి పై కెక్కెను. ఆ జంతువులు ఒకదానికొకటి భిన్నములైయుండెను. మొదటిది సింహమును పోలినది. ... రెండవ జంతువు ఎలుగుబంటిని పోలినది. ... అటుపిమ్మట చిరుతపులినిపోలిన మరియొక జంతువును చూచితిని. ... దానికి నాలుగు తలలుండెను; దానికి ఆధిపత్యమియ్యబడెను. పిమ్మట ... నేను చూచుచుండగా, ఘోరమును భయంకరమునగు నాలుగవ జంతువొకటి కనబడెను. అది తనకు ముందుగానుండిన యితర జంతువులకు భిన్నమైనది; అది మహాబల మహాత్త్యములు గలది; దానికి పెద్ద ఇనుప దంతములును పది కొమ్ములునుండెను. అది సమస్తమును భక్షించుచు తుత్తునియలుగా చేయుచు మిగిలినదానిని కాళ్లక్రింద అణగద్రొక్కుచుండెను (దానియేలు 7:2–7).

దానియేలు 7లోని నాలుగవ మృగము యొక్క లక్షణాలు బహు తెలివిగా ప్రకటన 13లోని సముద్ర మృగంలో కలుపబడ్డాయో చూడు. (పేజీ 10 చూడు.)




ఈ మృగము ఎవరో లేక ఏదో గ్రహించడానికి గాను,[9] దానియేలు చూచిన మృగాలు ఎవరికి లేక వేటికి ప్రతినిధులుగా ఉన్నాయో మొదట మనం అర్థం చేసికోవాలి. దానియేలు 7లోని నాలుగు మృగాలు దానియేలు 2:31–45లోను, 8:3–25లోను ఉన్న దృశ్యంతో సంబంధం కలిగియున్నట్టును, ఆ నాలుగు మృగాలు నాలుగు రాజ్యాలను సూచిస్తున్నట్టును ఎక్కువమంది పండితులు అంగీకరిస్తారు:[10] మొదటిది బబులోను సామ్రాజ్యం (క్రీ.పూ. 606–538) (2:37, 38). రెండవది మాదీయ – పారసీక సామ్రాజ్యం (క్రీ.పూ. 538–330) (8:20), మూడవది గ్రీకు సామ్రాజ్యం (క్రీ.పూ. 330–63) (8:21). నాల్గవది, రోమా సామ్రాజ్యం (క్రీ.పూ. 63–క్రీ.శ. 476) – క్రీ.శ. 33లో సంఘం స్థాపింపబడినప్పుడు ఉనికిలోనున్నది ఈ నాల్గవ సామ్రాజ్యమే.[11]

రాజుకు, రాజ్యానికి మధ్య దానియేలు గ్రంథము చిన్న వ్యత్యాసాన్ని సూచిస్తుంది. ఉదాహరణకు, నాలుగు లోహముల విగ్రహానికి సంబంధించిన దర్శనాన్ని దానియేలు వివరించేటప్పుడు, రాజైన నెబుకద్నెజరునకు అతడు యిలా తెలియజేశాడు: "తామే ఆ బంగారపు శిరస్సు. తాము చనిపోయిన తరువాత తమరి రాజ్యముకంటె తక్కువైన రాజ్యమొకటి లేచును ..." (దానియేలు 2:38బి, 39). "తామే" అని ఈ లేఖన భాగంలో చెప్పబడింది, "తమరి రాజ్యము" (అంటే, బబులోను సామ్రాజ్యము) అని అర్థం; అయితే, రాజ్యమునకు కేంద్ర బిందువు రాజైయున్నందున, వ్యక్తిని సూచించే "తమరు" అని వాడడానికి దానియేలు వెనుకాడలేదు.

ఆ నాల్గు రాజ్యాల జాబితాను వెనుకకు తిరిగి మరోసారి తిలకించి, ఆ నాల్గింటికి కామన్‌గా ఉన్నదేదో అడుగు. అనేక లక్షణాలను ఉదహరించవచ్చు: ప్రతిదీ బలీయమైనదే; యితరులను లోబరచుకొనడంలో ప్రతిదీ విజయవంతమైనదే; ఆనాటి ఎరుకైన లోకమంతటిలో, ప్రతిదీ విస్తరించిందే. అయితే యోహాను పాఠకులకు సంబంధించినంత

మట్టుకు, అవన్నియు దేవుని ప్రజలను అణచినవే. కొన్ని తక్కినవాటికంటే ఎక్కువ చెడ్డగా ప్రవర్తించాయి. ఏమైయున్నా, అవన్నియు ఇశ్రాయేలీయులను బానిసలుగానే చూచాయి: బబులోను యెరూషలేమును నాశనం చేసి, యూదులను బంధీలుగా కొనిపోయింది. మాదీయులు, పారసీకులు వచ్చిన తరువాత, ఇశ్రాయేలీయులు లోబడియున్న జనాంగంగానే మిగిలిపోయారు. గ్రీకు సామ్రాజ్య కాలంలో, యూదులు అణచబడడం శిఖరాగ్రాన్ని చేరుకుంది, అందులోను ప్రత్యేకించి, సిరియా విభాగంలోను యాంటియోకస్ ఎపిఫినాస్ క్రింద. మెక్కబీల కాలంలో లభించిన చిన్న విరామం తరువాత, తిరిగి రోమీయుల క్రింద ఈ కాలంలో సామంత రాజ్యంగానే ఇశ్రాయేలీయులు నిలిచిపోయారు. ఈ నాలుగు రాజ్యాలకు సంబంధించి ఒక పేరును రూపొందించాలంటే, "దేవునికి విరోధమైన రాజకీయ అధికారం" అని చెప్పడం తగినదే.

దానియేలు చూచిన నాలుగు మృగాల లక్షణాలన్నీ ఒక్కదానియందే గుప్తం చేయబడిన ఆ మృగాన్ని గూర్చి చదివినప్పుడు మొదటి శతాబ్దపు పాఠకులు ఏమి ఆలోచించి యుంటారు? Eddie Cloer యిలా అన్నాడు, "యోహాను కాలానికి, ఆ మృగము సంఘాన్ని హింసించే రోము అనడంలో సందేహం లేదు."[12] James Efird యిలా రాశాడు, "అసలు ఈ పుస్తకం ఎవరికి వ్రాయబడిందో, ఈ మృగాన్ని గుర్తించడానికి సంబంధించి ఏలాటి మర్మమూ లేదు. వారికి విరోధంగా తన అధికారాన్ని ఆదేశించుచున్నది రోమా ప్రభుత్వమే."[13]

13వ అధ్యాయంలోని మృగము రోమా సామ్రాజ్యంగా గుర్తించడానికి పలు కారణాలున్నాయి. ఉదాహరణకు, 17వ అధ్యాయంలో, ఆ మృగము మీద "మహా వేశ్య" కూర్చునియుంది (3, 7 వచనాలు), మరియు ఆ స్త్రీ "భూ రాజులనేలు ఆ మహా పట్టణమే" (18 వ.), ఆ స్త్రీ "ఏడు కొండల మీద" కూర్చునియుంది (9 వ.) – అది రోమా పట్టణమే.

మరలా, రోమును గూర్చియు, రోమీయులను గూర్చియు మనమేమి ఎరుగుదుమో ఆ వర్ణన ఆ మృగానికి సరిపోవునట్టుంది. Albert Baldinger ఈ సంక్షిప్త వర్ణననిచ్చాడు:

> యోహాను యొక్క సముద్ర మృగము రోమా సామ్రాజ్యము. పవిత్రమైన లేఖనాలను సమకాలిక చరిత్ర వాస్తవాలు ఎలా సరితూగుతుంటాయో ప్రతి విషయంలోను చూడవచ్చు.
>
> రోము అతిశయాస్పదమైన మహా రాణిగానున్నట్టు మతపరము కాని చరిత్ర తెలుపుతుంది: "ప్రతి వంశముమీదను ప్రతి ప్రజమీదను ప్రతి జనముమీదను ఆయా భాషలు మాటలాడు వారిమీదను ప్రతి జనముమీదను అధికారము దానికియ్యబడెను" అని యోహాను అన్నాడు. దేవునికి విరోధంగా "దేవదూషణ మాటలు" పలికినట్టు యోహాను అన్నాడు. "మన దేవుడును ప్రభువుని నియమిస్తున్నాడు" అంటూ చక్రవర్తియైన డొమిషియన్ పేరున జాతీయ తాకీదులు జారీచేసినట్టు మత సంబంధం కాని చరిత్ర అంటుంది. "పరిశుద్ధులతో యుద్ధము చేయుచు వారిని జయింపను వారికి అధికారమియ్యబడెను'' అని యోహాను అంటున్నాడు: నీరోతో ఆరంభమై డయోక్లేషియన్‌తో అంతమైన పది గొప్ప హింసలను క్రైస్తవులు సహించారని చరిత్ర రికార్డు చేస్తుంది.[14]

"రాజు = రాజ్యము" అనేవాటిని మనస్సులో నిలుపుకొని, మొదటి శతాబ్దపు అంతంలో క్రైస్తవ సమస్యలకు మూలాధారమైనవాడు చక్రవర్తియైన డొమిషియన్ ఆ మృగమైయుండునని చెప్పవచ్చు. ఏ విధంగా చూచినా, యోహాను కాలంలో, ఆ మృగము "క్రైస్తవ విరోధమైన రాజకీయ అధికారమైయుంది."

కొంచెం సేపటిలో, రోము అయ్యున్న మృగాన్ని మనం దగ్గరగా చూడబోతాం; అయితే యిక్కడ ఆగి ఘటసర్పము తన సైన్యపు కార్యకలాపం కొరకు ఎవరిని చేర్చుకొంటున్నాడో నొక్కి చెప్తాను. మొదటిగా, తన సైన్యంలో చేర్చుకున్నది కబళించగల ఒక శక్తిని అంటే దుర్బలులపై తన బలము చూపి భయపెట్టి బాధించువానిని, అది నీకు యిష్టంగా ఉంటే. క్రైస్తవులను లయపరచడానికి అపవాదికి మూడు ప్రాముఖ్యమైన మార్గాలున్నాయి: *భయపెట్టడం, మోసగించడం,* మరియు *శోధించడం.* 13వ అధ్యాయంలో రోమా ప్రభుత్వం వ్యక్తీకరించబడింది.[15]

రోమా సామ్రాజ్యం ఎన్నడో గతించిపోయిందనుకో. యూరోప్‌లోని ప్రాచీన నాగరికతలు గల అనేక శిథిలాలలోగుండా తిరిగే అవకాశం నాకు లభించింది. ఆ సామ్రాజ్య మహిమ అంతరించిపోయింది; అయినంత మాత్రాన 13వ అధ్యాయం యొక్క వర్తింపు నీకు, నాకు లేదని దాని భావం కాదు. "చెవిగల ఎవనికైనా" ఈ సందేశం యివ్వబడినట్టు 9వ వచనం అంటుంది. రోమా సామ్రాజ్యాన్ని ఉపయోగించుకొనడంలోనే అపవాది తన పనికి భయపెట్టడం సాధనంగా ఉపయోగించుకొనడానికే పరిమితి చేయబడలేదు.[16] మత సంబంధమైన స్వాతంత్ర్యానికి హద్దులు నియమించిన ప్రభుత్వాలుగల దేశాల్లో నేడు కూడ కొందరు జీవిస్తున్నారు. మోసకరమైన వారి వ్యాపార లావాదేవీల ప్రకారం నడవని ఉద్యోగస్తులను తొలగించే యథార్థ వర్తనులు కాని యజమానులు కూడ ఉన్నారు. బైబిలులోని క్రైస్తవ్యాన్ని అవలంభించితే, కుటుంబాల్లోనుండి దూరం చేయబడతారని బెదిరించేవారు ఉన్నారు. అపవాది యొక్క యుద్ధా యుద్ధాల్లో భయపెట్టడమనే ప్రాముఖ్యమైన ఆయుధం యింకను ఉన్నది.

"ఎవడైనను చెవిగలవాడైతే వినును గాక" (13:9).

## పాఠం మూడు: అపవాది బలవంతాన్ని వాడుకుంటాడు (13:1, 2, 4, 7)

క్రైస్తవులను భయపెట్టడానికి అపవాది పలు మార్గాలను వినియోగించుకుంటాడు. నేను ముందుగానే ప్రస్తావించినట్టు, ఒక విధానమేమంటే, బలత్కారాన్ని ఉపయోగించడం. మృగము యొక్క వర్ణనను మరొకసారి చూచి తన మహాశక్తిని సూచిస్తున్నవాటిని గమనించు:

ఘటసర్పంవలెనే, వానికి కూడ ఏడు తలలున్నాయి, పది కొమ్ములు అనేక రాజ మకుటాలున్నాయి (13:1).[17] తరువాత అధ్యాయంలో, ఘటసర్పమువలెనే – క్రూరమృగము కూడ – ఎర్రనిదిగానే ఉంది (17:3). నీవును, నేనును దేవుని స్వరూపంలో నిర్మింపబడినట్టే (ఆదికాండము 1:26), క్రూరమృగము కూడ వాని సృజింపబడినవాని పోలికగానే చేయబడింది. మనం ఘటసర్పాన్ని గూర్చి చదివినప్పుడు, వాని రక్త వర్ణము

వాని హత్యా స్వభావాన్ని సూచిస్తుంది, వాని ఏడు తలలు కుయుక్తిని తంత్రగొండితనాన్ని; వాని పది కొమ్ములు, వాని మహాశక్తిని; వాని అనేక కిరీటములు వాని గొప్ప అధికారాన్ని సూచిస్తాయి.[18] ఆ గుణలక్షణాలన్నీ క్రూరమృగానికి తరలించబడ్డాయి. "దానికి ఆ ఘటసర్పము తన బలమును తన సింహాసనమును[19] గొప్ప అధికారమును ఇచ్చెను"[20] (2బి వ.). "ప్రతి వంశముమీదను ప్రతి ప్రజమీదను[21] ఆయా భాషలు మాటలాడువారి మీదను ప్రతి జనము మీదను అధికారము దానికియ్యబడెను" (7బి వ.). అపవాది ప్రభువైన యేసుకు యిస్తానని చెప్పింది అదియే (మత్తయి 4:8, 9), దానిని యిప్పుడు వాడు క్రూర మృగానికి ప్రసాదించాడు.

ఈ రెండు మృగాల లక్షణాలు ఒకదానితో ఒకటి యిమడ్చబడి, బలమును అధికారాన్ని సూచిస్తున్నాయి. ఈ సముద్ర మృగము చిరుతపులివంటి వేగము గలది,[22] ఎలుగుబంటి వంటి బలీయమైనది, సింహమంత రౌద్రముగలది, అడవి జంతువులవంటి దుష్ట చేష్టలు గలది.[23]

పైగా, గాయపరచబడినదైనట్టు కన్పించే బలాతిశయాన్ని అది ప్రదర్శిస్తుంది.[24] "కత్తినుండి" "మరణకరమైన దెబ్బను" అది తిన్నా, అది బాగుగా బాగుపడి, జనులను ఆశ్చర్య చకితులను చేసింది (ప్రకటన 13:3, 12, 14, 15).

వాస్తవానికి, దేవునికంటెను బలముగలదైయున్నట్టు ఆ మృగము కన్పించింది – పర్యవసానాలు కలుగకుండనే అది దేవదూషణ చేయగలిగేదిగా కనిపిస్తుంది: "వాని తలలమీద[25] దేవదూషణకరమైన పేర్లు ఉన్నట్టు" 1వ వచనం అంటుంది. "దేవదూషణ కరమైన ఈ పేర్లు" రోమా చక్రవర్తులు తమకు వర్తింపజేసికొన్న పేరులైయుండవచ్చు.

> ప్రతి చక్రవర్తి *divus* లేదా *sebastos* అని పిలువబడేవాడు అంటే "దైవమని" దాని అర్థం. తరచుగా చక్రవర్తులకు దేవుడు అని లేక దేవుని కుమారుడనే పేర్లు యివ్వబడుతుండేవి. తన నాణెములమీద నీరో లోక రక్షకుడు అని వ్రాయించుకున్నాడు. ... పైగా, తరువాత చక్రవర్తులు *dominus* అనే లాటిన్ పదంగాని, లేదా *kurios* అనే గ్రీకు పదానికి సమాంతరమైనది వారి పేర్లకు బిరుదులుగా వాడుకున్నారు. ఈ రెండును పాత నిబంధనలోని దేవునికి యివ్వబడిన ప్రత్యేకమైన బిరుదుకును, క్రొత్త నిబంధనలో యేసుక్రీస్తు వారి ప్రత్యేకమైన, సమానమైన ప్రభువు అని అర్థమిస్తాయి.[26]

మరల, ఆ మృగము యొక్క నోరు 13:5లో యిలా వర్ణింపబడింది: "డంబపు మాటలను దేవదూషణలను పలుకు ఒక నోరు దానికి ఇయ్యబడెను." "దూషించడమంటే" "వ్యతిరేకముగా" పలుకుటయైయుంది. ఆ మృగము ఎవరికి విరోధంగా పలుకుతుందో 13:6లో మనం తెలిసికొంటాం: "గనుక దేవుని దూషించుటకును, ఆయన నామమును, ఆయన గుడారమును,[27] పరలోకనివాసులను దూషించుటకును అది తన నోరు తెరచెను." "ఆయన గుడారము" అనేది "ఆయన నివాస స్థలము" అని తర్జుమా చేయవచ్చు.[28] దేవుడు తన ప్రజల మధ్య నివసిస్తున్నందునను (1 కొరింథీయులకు 3:16), క్రైస్తవుల పౌరస్థితి పరలోకములో ఉన్నందునను (ఫిలిప్పీయులకు 3:20), సంఘాన్ని గూర్చి అది వ్యాపింపజేస్తున్న అబద్ధాలను అది సూచిస్తూ ఉండవచ్చు.[29]

ఆ మృగం దేన్ని కోరితే అది చేస్తుంది, దాన్ని ఆపగలవాడు ఎవడూ లేనట్టి (యింప్రెషన్ను) భావనను 13:1–8 కలిగిస్తుంది. అందువలన "–ఈ మృగముతో సాటి యెవడు? దానితో యుద్ధము చేయగలవాడెవడు?" అని జనుల మూక చెప్పసాగారు (4బి వ.). సాటి ఎవడూ లేనట్టు కన్పించింది – దుర్బలమైన క్రైస్తవులు నిశ్చయంగా సాటికారు. "మరియు పరిశుద్ధులతో[30] యుద్ధము చేయను వారిని జయింపను దానికి అధికారమియ్యబడెను" (7ఎ వ.). *Nike* "విజయము" అని అర్థమిచ్చు క్రియా పదంనుండి "జయింపను" అనేది వచ్చింది. ఒక మహా పెద్ద రాతి బండ పర్వతము మీదనుండి దొర్లుకుంటూ ప్రతిదానిని చదును చేస్తూ ఉన్నట్టుగా ఈ మృగముంది. జయింప శక్యము కాని వాడైయున్నట్టు అతడు కన్పిస్తాడు.[31]

ముందుగా అనుకున్నట్టే, తన ఉద్దేశాలకు అనుకూలమైనప్పుడు, అపవాది బలత్కారాన్ని వినియోగిస్తాడు. నేను పలు ఉదాహరణలనిచ్చాను, నీవు యింకా ఎక్కువ ఉదాహరణలనివ్వవచ్చు.[32] అయినా, ఈ సందర్భంలో, "తన చిత్తానికి అనుకూలంగా మలచుకొనడానికి అపవాది నిన్ను బలవంతపెట్ట ప్రయత్నిస్తాడంటే ఆశ్చర్యపడనవసరం లేదు."

"ఎవడైనను చెవిగలవాడైతే వినును గాక" (13:9).

## పాఠం నాల్గు: అపవాది పట్టుదలతో చూపు ఒత్తిడిని ఉపయోగిస్తాడు (13:3, 4, 8)

ఇతరులు నీతో కూడ నిలిచియున్నా, ఒత్తిడిని ప్రతిఘటించడం కష్టం. అందులో జనుల కూటమి నీకు వ్యతిరేకమైనప్పుడు, అది రెట్టింపు కష్టమౌతుంది. "నాశనమునకు" పోవు "విశాల" మార్గంలో అనేకులుంటారని ప్రభువు ఒకప్పుడు తెలిపారు (మత్తయి 7:13). ఆయన అంచనా నిక్కచ్చియైయున్నట్టు మన లేఖన భాగం స్థిరపరుస్తుంది: "భూజనులందరు మృగమువెంట వెళ్లుచు ఆశ్చర్యపడుచుండిరి; … భూనివాసులందరు … ఆ మృగమునకు నమస్కారము చేయుదురు" (3బి–8ఎ వచనాలు).

తరువాత పాఠంలో ఆ మృగాన్ని ఆరాధించే విషయాన్ని చర్చిస్తాం.[33] అయితే, ప్రస్తుతానికి, జనుల మూక ఆశ్చర్యపడడం, నమస్కరించడం, అభినందించడం, పొగడడం అనే సంగతులను ఆలోచిస్తాం – యివన్నీ ఆరాధనలో భాగాలే. " 'ఈ మృగముతో సాటియెవడు' … అని చెప్పుకొనుచు ఆ మృగమునకు నమస్కారము చేసిరి" (4బి వ.). వారి మాటలు "ఘోరమైన పోలికతో కూడిన గొప్ప ప్రశ్న: 'యెహోవా, వేల్పులలో నీ వంటివాడెవడు?' అనేదానిలా ఉంది (నిర్గమకాండము 15:11)."[34]

ఒకటికంటె ఎక్కువసార్లు ఈ మృగము నిజమైన మతాన్ని అనుకరిస్తుంది. ఉదాహరణకు, బాగుపడిన గాయము యొక్క వివరము ప్రభువైన యేసు మరణము పునరుత్థానానికి వికారమైన వర్ణనయైయుంది: "దాని తలలలో ఒకదానికి చావు దెబ్బ తగిలినట్టుండెను;[35] అయితే ఆ చావుదెబ్బ మానిపోయెను గనుక భూజనులందరు మృగము వెంట వెళ్లుచు ఆశ్చర్యపడుచుండిరి …" (3 వ.). ఆది భాషలో, "వధింపబడినట్టుండెను" అనే

పద ప్రయోగం, 5:6 మరియు 13:8ల్లో గొఱ్ఱెపిల్ల యొక్క మరణ గాయమును వర్ణించినదానివలె ఉంది. మూఢ నమ్మకస్తుల మధ్య మొదటి శతాబ్దపు అంతంలో "నీరో తిరిగి బ్రదికాడనే" కట్టుకథలు ప్రచారంలో ఉన్నవాటిని అనేక వ్యాఖ్యానకర్తలు 13:3తో పోల్చి నమ్ముతారు.[36] ఈ కట్టుకథ ప్రకారం, క్రీ.శ. 68లో చనిపోయిన నీరో, తనమీద తిరుగుబాటు చేసిన రోమా సైన్యాన్ని శిక్షించడానికి తిరిగి వచ్చాడట. ఈ లేఖన భాగం డొమిషియన్ను సూచిస్తున్నట్టు కొందరు రచయితలు తలంచుచున్నారు. ఒకవిధంగా నీరో "పునర్జీవింపబడ్డాడనే" భావం టెర్టూలియన్ అనే రోమా చరిత్రకారుడు క్రైస్తవులను డొమిషియన్ హింసించడాన్ని సూచిస్తూ, "క్రూరత్వంలో నీరోను పోలినవాడని" అతని పిలిచాడు.[37] మరోవైపు, ఆయా సందర్భాల్లో రోమా సామ్రాజ్యము తన మరణ పడకమీద ఉండి, యింకను మరింత బలంగా పునర్జీవము పొందిందని ఈ లేఖన భాగం కేవలం చెప్పినదనిపిస్తుంది.

ప్రతి వివరాన్ని మనం విప్పి అర్థం చెప్పినా లేకున్నా, దాని చివరి పర్యవసానాన్ని చూడడం మనకు సులభంగానే ఉంటుంది: లోకమంతా ఆ మృగాన్ని చూచి ఆశ్చర్యపడింది. వారు దాన్ని వెంబడించి నమస్కరించారు. వాని విధులను ప్రతిఘటించిన క్రైస్తవులకు అది ఎంత కష్టంగా ఉండిందో!

తన చిత్తానికి మనలను మల్చుకొనడానికి అపవాది యింకను అధికారపు ఒత్తిడిని ఉపయోగించుకుంటాడా? తానలా ఉపయోగించుకుంటాడని నీకే తెలుసు. "ప్రతివాడు దాన్ని చేస్తున్నాడు!" అనే సమ్మేళనపు కేకను మనం యింకను వింటునే ఉన్నాం. రెండు మార్గాలను గూర్చి మనకు మనమే గుర్తు చేసికొనడం ప్రాముఖ్యం – జనుల మూక "నాశనమునకు నడిపించు" విశాల మార్గంలో ఉండగా, "జీవానికి వెళ్లు" యిరుకు మార్గంలో కొందరు మాత్రమే ఉన్నారు (మత్తయి 7:13, 14). మన బైబిళ్లలో నిర్గమకాండము 23:2ఎ ని మనం గుర్తు పెట్టుకోవచ్చు: "దుష్కార్యము జరిగించుటకై సమూహమును వెంబడింపవద్దు."

"ఎవడైనను చెవిగలవాడైతే వినును గాక" (13:9).

## అయిదవ పాఠం: అపవాది పరిమితుడు (13:5, 7)

ఇంతవరకు మనం విన్న సత్యాలు మనలను నిరాశపరచవచ్చు – కాని ఏది యెలా సంభవించినా, దేవుని వశంలోనే సర్వమున్నదని లేఖనం చెప్పే చిట్కాలను మనం జారవిడువకూడదు. "దానికి యివ్వబడెను" లేక దానికి సమానమైన ఒక చిట్కా ఏమంటే: "నోరు దానికి ఇయ్యబడెను" (5ఎ వ); "అధికారము దానికి ఏర్పాటాయెను" (5సి వ.); "యుద్ధము చేయను వారిని జయింపను దానికి అధికారమియ్యబడెను" (7ఎ వ.). మన వరుసలో మనం ముందుగా గమనించినట్టే, ఎవరి స్వాధీనంలో ఉన్న అధికారమైనా – దేవుని శత్రువులైనా సరే – దేవుని అనుమతివలననే అది వారికివ్వబడింది.[38]

మరొక చిట్కా "నలువది రెండు నెలలు" అనేది (5బి వ.). ఈ సింబాలిక్ నెంబరు గల పలు రూపాలను 11వ అధ్యాయం ఆరంభంనుండి చూచుకొంటూ వచ్చాం (దాని

చివరి ప్రయోగం 13:5లో ఉంది). ఇప్పటికే దాని భావం నీకు కంఠత వచ్చి యుండవచ్చు: "$3^1/_2$ సంవత్సరాలు" అని చెప్పడానికి అది మరొక రూపం, "$3^1/_2$" అనేది శ్రేష్ఠమైన రేపటి నిరీక్షణతో – శోధనలు, శ్రమలు అనుభవించడాన్ని సూచించే అంకె. మృగము యొక్క కార్యకలాపానికి దీన్ని వర్తింపజేస్తే, బాధ కలిగించడానికి దేవుడు ఆ మృగానికి అనుమతించినట్టు ఆ సింబల్ ప్రకటిస్తుంది – కాని పరిమితియైన రూపంలో పరిమితియైన కాలానికి సంబంధించినదిగా ఉంటుంది. రోము మహా శక్తివంతమైనదే కావచ్చు, కాని "జనములను ఏలువాడు" దేవుడు; ఆయన "తన పరిశుద్ధ సింహాసనము మీద ఆసీనుడై యున్నాడు" (కీర్తన. 47:8).

"ఎవడైనను చెవిగలవాడైతే వినును గాక" (13:9).

## ఆరవ పాఠం: అంతంలో, అపవాది కోల్పోతాడు (13:9, 10)

1నుండి 8 వచనాలవరకు మనం ముందుకు వెనుకకు జరుగుతున్నాం, అయితే చివరకు, మనం 9వ వచనానికి వచ్చి చేరుకున్నాం: "ఎవడైనను చెవిగలవాడైతే వినును గాక." ప్రభువు మనకొరకు ఏ ప్రత్యేకమైన సందేశాన్ని ఉంచారు? 10వ వచనాన్ని జాగ్రత్తగా ఆలకించుదాం: "ఎవడైనను చెరపట్టవలెనని యున్నయెడల వాడు చెరలోనికి పోవును, ఎవడైనను ఖడ్గముచేత చంపినయెడల వాడు ఖడ్గముచేత చంపబడవలెను; ఈ విషయములో పరిశుద్ధుల ఓర్పును, విశ్వాసమును కనబడును."

10వ వచనము యొక్క ఆరంభం యిర్మీయా 15:2ను ప్రతిఫలింపజేస్తుంది (యిర్మీయా 43:11 కూడ చూడు), మత్తయి 26:52లో ప్రభువైన యేసు పేతురునకు తెలిపిన సంగతులు "ఖడ్గము" మనకు గుర్తు తెస్తుంది. ఈ లేఖన భాగానికి పలు విధములైన వ్యాఖ్యానాలు సాధ్యమౌతాయి.[39] (1) రెండు రెఫరెన్సుల్లో, "ఎవడైనను" అనే పదం క్రైస్తవులను సూచింపవచ్చు. అది సరియైన వ్యాఖ్యానమైయుంటే, వారు హింసింపబడు తున్నప్పుడు,[40] కత్తితో తమ్మును తాము కాపాడుకొనడానికి కత్తిని ఉపయోగించవచ్చునని ప్రభువు వారికి తెలుపుతున్నారు.[41] (2) "ఎవడైనను" అని రెండు రెఫరెన్సుల్లో ఉన్నది వారిని హింసించేవారిని సూచింపవచ్చు. అదే వాస్తవమైతే, తమ శత్రువులు శిక్షింప బడతారని, న్యాయం జరుగుతుందని క్రైస్తవులకు అభయమియ్యబడింది. (3) "ఎవడైనను" అనే మొదటిది క్రైస్తవులను సూచిస్తుంటే, "ఎవడైనను" అనే రెండవది తన్ను బాధించేవారిని సూచిస్తుండవచ్చు. ఇది ఆ రెండు ఆలోచనలను జతచేస్తుంది: శ్రమపడడానికి సిద్ధపడమని యోహాను పాఠకులు తెలుపబడ్డారు. కాని, చివరలో, యిచ్చినవారు ఏమి యిచ్చారో దానినే పొందుదురని తక్కినవారు నిశ్చయంగా తెలియజేయబడ్డారు.

ఈ భావార్థాలన్నీ ప్రస్తుత సంబంధానికి అనువైనవై మొత్తంమీద ప్రకటన ఉద్దేశానికి సరిపోయేవిగా ఉన్నాయి. క్రైస్తవులను అణచేవారికి ఒకటి లేక రెండును వర్తించునవై ఉంటాయని 10ఎ వచనాన్ని నేను తలంచుతాను: (1) యిర్మీయా ఈలాటి మాటలు పలికినప్పుడు, దేవునికి విరోధంగా తిరుగుబాటు చేసినవారిని సూచించాయి. "తిరుగుబాటు చేసినవారికి చెందే పదాలు పరిశుద్ధులకు ఎలా వర్తిస్తాయి?" అని Robert Mulholland

అడిగాడు.[42] (2) ఇక్కడ "ఖడ్గము" అని ఉపయోగించబడిన గ్రీకు పదం సన్నిహిత యుద్ధం చేసే రోమా సైన్యంచే ఉపయోగింపబడినదై, 6వ అధ్యాయంలో రెండవ రౌతుకు యివ్వబడినదైయుంది.[43] (3) తరువాత అధ్యాయంలో, తమ శత్రువులు శిక్షింపబడడాన్ని "పరిశుద్ధుల ఓర్పుగా" చెప్పబడింది (14:11, 12). (4) ఇది పాఠకులకు మరి యెక్కువైన ఆదరణ కలిగిస్తుందనేది నా నమ్మకం. ఏదియెలాగున్నా, క్రైస్తవులు "మనోబలాన్ని నమ్మకత్వాన్ని" ఎంత కాలం నిలుపుకుంటారో అంతవరకు దుష్టశక్తులు జయించలేవని *గుప్తం చేయబడినట్టు* ఈ మాటలు చూడబడ్డాయి.[44]

"పరిశుద్ధుల ఓర్పును విశ్వాసమును ఈ విషయములో కనబడును" అనేది 10వ వచనంలో కన్పించే ప్రాథమిక సందేశమైయుంది. వారి జీవితాల్లోను, విశ్వాసంలోను (పరిశుద్ధులు) క్రైస్తవులు నమ్మకస్థులై ఉండేలా ఈ లేఖన భాగం ప్రోత్సహించాలి. "పరిశుద్ధులైన జనులు సహించుతూ నమ్మకముగా ఉండాలని దీని భావము" అని Simple English™ Bible అంటుంది. మృగాన్ని వెంబడించడానికి సహింపు అవసరముండదు కాని క్రీస్తును వెంబడించడానికి అది కావాలి.

"ఎవడైనను చెవిగలవాడైతే వినును గాక" (9 వ.).

## ముగింపు

ముందుగా 8వ వచనాన్ని నేను సూచించినప్పుడు, దాన్ని సంపూర్ణంగా కోట్ చేయలేదు. ఆ నిండు వచనం యిలా ఉంది, "భూనివాసులందరును, అనగా జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొఱ్ఱెపిల్లయొక్క జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు, ఆ మృగమునకు నమస్కారము చేయుదురు." సార్దీసులోని సంఘాన్ని గూర్చి మనం చదివినప్పుడు, "జీవగ్రంథాన్ని" గూర్చి పఠించాం (3:5); అది నమ్మకస్తులైన వారి రికార్డు (20:15 చూడు).[45] దేవుడు వారిని మరచిపోడని బాధననుభవిస్తున్న క్రైస్తవులకు అభయమిచ్చాడు!

ఆది భాషలా, "జగదుత్పత్తి మొదలుకొని" "ఎవని పేరు వ్రాయబడియుండలేదో" అనేదాన్ని గాని, "వధింపబడిన గొఱ్ఱెపిల్ల" అనేదాన్ని గాని మార్పు చేయవచ్చు.[46] అది ఏ విధంగా చూచినా, మానవ విమోచన కొరకైన దేవుని సంకల్పము తరువాత వచ్చిన ఆలోచన కాదు; కాని, అది "దేవుని మహోన్నతమైన ఆలోచనయైయుంది."[47] నరుడు భూమిమీద నిలబెట్టబడక ముందు ఎన్నడో ఆయన మనస్సులో ఉన్నదే.[48]


8వ వచనంలోని పదజాలము ప్రతి క్రైస్తవుని బహు ప్రత్యేకమైనవానిగా చేస్తుంది. కాని ఒక ప్రాముఖ్యమైన ఆలోచనను నొక్కి చెప్పడానికి నేను దాన్ని ఉపయోగించగోరతాను. భూమిమీద రెండు తరగతులకు చెందిన మనుష్యులున్నారు: జీవ గ్రంథములో పేర్లు వ్రాయబడినవారు, పేర్లు వ్రాయబడనివారు.[49] లోకంలో దేశము, జాతి, సమాజము, ఆర్థికము వంటి అనేక వర్గాలుగా విభజింపబడినవారున్నారు – కాని, చివరిలో, యింతకు ప్రాముఖ్యంగా నిలిచేది జీవగ్రంథంలో పేర్లు గలవారు, లేనివారు అనేదే.

నీ పేరు జీవగ్రంథములో ఉన్నట్టయితే, భయంకరమైన దినాలగుండా నీవు వెళ్లవచ్చు అపవాదియు వాని ఏజెంట్లు నిన్ను బాధింపవచ్చు – నిన్ను చంపవచ్చు కూడా – అయితే మహిమలో నీకు నివాసముంది. ఒకవేళ నీ పేరు ఆ గ్రంథంలో వ్రాయబడకున్నట్టయితే, ఉల్లాసంతో కూడిన కొద్ది దినాలకొరకు నీవు నిరీక్షించవచ్చు అయితే దానివెంట శ్రమయు వేదనయు గల నిత్యత్వం వస్తుంది. నా పేరు అక్కడ ఉందనే నమ్మిక నాకు లేకుంటే, నేను వెనుకాడను. నా ఆత్మ యొక్క అవసరతలు తీర్చుకొనడానికి నేను తొందరపడతా.[50] "వెళ్లి నీవు కూడ అదే చేయి" (లూకా 10:37బి).

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ఈ పాఠంలో వచనం వెంట వచనం చూడడానికి బదులు, లేఖనంలోనుండి కీలకమైన పాఠాలను ప్రత్యేకించి చూపాను. ఈ విధంగా నేను రెండు కారణాలనుబట్టి చేశాను. మొదటిది, ప్రకటన 13:1–10 యొక్క వివరాల్లో మునిగిపోయి ఉద్దేశించిన సందేశాన్ని మనం మరచిపోయే అవకాశముంది. కొన్ని ప్రాముఖ్యమైన పాయింట్లను నొక్కి చెప్పడంవలన అలా చేయకుండ తప్పించుకున్నాను. రెండవది, ప్రతిసారి ఒకే పనిని చేయడానికి నేను యిష్టపడలేదు, వెరైటీని కోరుకున్నాను. వచనం వెంట వచనానికి వెళ్లగోరినట్టయితే, Warren Wiersbe విభజన నీకు యిష్టం కావచ్చు: (1) ఆశ్చర్యం (3 వ.); (2) ఆరాధన (4 వ.); (3) మాటలు (5, 6 వచనాలు); (4) యుద్ధం (7–10 వచనాలు).[51] Charles Ryrie ఈ కీలక పదాలను వాడాడు: (1) దృశ్యము (1, 2 వచనాలు); (2) జయ ధ్వనులతో స్వాగతమిచ్చు (3, 4 వచనాలు); (3) కార్యకలాపము (5–7ఎ వచనాలు); (4) అధికారము (7బి–10 వచనాలు).[52]

యోహాను దినాల్లోని క్రైస్తవుల కొరకు 13వ అధ్యాయం భావాన్ని ఉపదేశించడం కొరకును – నేడు మనకు దాని ప్రాముఖ్యత కొరకును క్లాసు టీచ్ చేసేటప్పుడు నేనొక చార్టు వేస్తాను. ఈ క్రింది చార్టును నీవు పరిచయం చేయగోరవచ్చు. తరువాత పాఠానికి కూడ దీనిని ఉపయోగించుకోవచ్చు.




ఉపదేశించేటప్పుడు గీయబడిన స్కెచ్‌ని నీవు ఉపయోగించుకోవచ్చు. సిడ్నీ, ఆస్ట్రేలియాలోని Macquarie School of Preaching విద్యార్థుల్లో ఒకనిచే అది గీయబడింది. అతని మృగానికి ఏడు తలలున్నాయి గాని ఒకే నోరు ఉంది (13:2, 5, 6; 16:13).

13వ అధ్యాయం మీద తన పాఠాన్ని John Stacy "దుష్టత్రయము" అని పిలిచాడు. "అపవాది యొక్క యుద్ధ పన్నాగము" అని D. T. Niles అన్నాడు. ఈ అధ్యాయానికి యితర పేరుల్లో "అపవాది మిత్ర బృందము," "అపవాది కుడిచేతి మనుష్యులు," "సాతాను గాని యుద్ధ – పోటులు."

| రెండు మృగాలు (అపవాది మిత్ర బృందం) | | | |
|---|---|---|---|
| మిత్ర బృందం | వారి ప్రభావ సాధనము | యోహాను దినంలో ప్రత్యేక ప్రాధాన్యత | ఏ తరములోనైనా వర్తింపు |
| మొదటి మృగము: సముద్ర మృగము "ఆ మృగము" | అధికారము & ఒత్తిడి ("క్రైస్తవ వ్యతిరేక రాజకీయ అధికారము") | రోమా సామ్రాజ్యం చక్రవర్తిచే నడిపింపబడింది | భయపెట్టడం: హింస, పట్టుదలతో చూచు, ఒత్తిడి |
| రెండవ మృగము: భూ మృగము "అబద్ధ ప్రవక్త" | అబద్ధ ఉపదేశము మరియు మోసము ("క్రైస్తవ వ్యతిరేక మతము") | రాజీ చేయువాడు: (కన్సిలియా) చక్రవర్తి ఆరాధనను అమలు చేయు ఏజెన్సీ | మోసం: అబద్ధ ఉపదేశం మరియు తత్వ శాస్త్రాలు |

## నీరో "తిరిగి బ్రతికాడనే" కట్టుకథ

క్రీ.శ. 68లో నీరో చనిపోయిన తరువాత, అతని దేహానికి అధికార లాంఛనాల సమాధి జరిగింది, కాని అతడు చనిపోయినట్టు అనేకులు నమ్మ నిరాకరించారు.[53] అతడు పార్తీయుల మధ్యకు వెళ్లినట్టును, రోమును నాశనం చేయడానికి పార్తీయుల సైన్యానికి శిరస్సుగా త్వరలో తిరిగి రానున్నట్టును కథ అల్లిక చేయబడింది. అతడు మృతులలోనుండి లేపబడతాడని కొందరు నమ్మారు. ముగ్గురు మోసగాండ్రు తాము నీరో అయ్యున్నట్టు చెప్పుకున్న సంగతిని టాసిటస్ రిపోర్టిచ్చాడు.

ఆ కట్టుకథకు యూదుల మధ్య పరిమితియైన జనాదరణ లభించింది. యెరూషలేము నాశనానికి రోముకు శిక్ష విధించడానికి నీరో తిరిగి వస్తాడనేదానిలో యూదులు ఆదరణ పొందారు. ఆది క్రైస్తవ రచయితయైన Chrysostom ఈ కట్టుకథను ఎరిగినవాడై దాన్ని గేలిచేశాడు.

ప్రకటన యొక్క అలంకారాన్ని ఈ కట్టుకథ ప్రభావితం చేసినా చేయకపోయినా, విగ్రహ సంబంధమైన విశ్వాసపు కట్టుకథను యోహాను నిజమని నమ్మియుండడు. ఆ సింబాలిజం యొక్క పాయింటు ఏమైయుండవచ్చునంటే – హింసించే నీరో యొక్క పాలసీ మరొక అధికారి లేక చక్రవర్తిచే – డొమిషియన్. మరొక క్రైస్తవ రచయిత యిలా రాశాడు, “మీ చరిత్రను సంప్రదించండి. సామ్రాజ్యపు ఖడ్గంతో క్రైస్తవ తెగను బాధించిన మొదటివాడు నీరో. ... డొమిషియన్ కూడ, క్రూరత్వంలో నీరోవంటివాడైయుండి, హింసించడంలో తన చేతిని ఉపయోగించాడు” *(Apology 5).*

సూచనలు

[1]“మూడు Rలు” చదువుటకు, రాయుటకు, గణితం నేర్చుకొనుటకు ప్రాథమిక నేర్పులు. [2]ఆదికాండము 3లో తన ఉద్దేశాలను సర్పం ద్వారా సాధించుకున్నాడు. ప్రకటన 13లో మానవుల ద్వారా తన పనిని జరిగించుకున్నాడు. [3]కొన్ని ప్రాచీన ప్రతులలో “నేను” అని ఉంది (KJV చూడు), “అతడు” అనేదాన్ని చేతిప్రతుల రుజువు యిష్టపడుతుంది. అందువలన కొన్ని తర్జుమాలు ఈ వాక్యాన్ని 12వ అధ్యాయం చివరిలో ఉంచాయి. 12వ అధ్యాయం 18వ వచనంగా కూడ కొన్ని తర్జుమాలు చేశాయి. ఘటసర్పము సముద్ర తీరాన నిలిచి, తన మిత్రునికొరకు వేచియుండడం డ్రామాలా కన్పిస్తుంది. [4]Myer Pearlman, *Windows Into the Future: Devotional Studies in the Book of Revelation* (Springfield, Mo.: The Gospel Publishing House, 1941), 111. దానియేలు 7:2లోని మహా సముద్రపు వర్ణనతో దీన్ని పోల్చు. [5]ప్రకటన 3వ పుస్తకంలో “పాపము యొక్క స్వనాశన స్వభావం” అనే పాఠంలో అగాధంపై వ్యాఖ్యానాన్ని చూడు. [6]*Frankenstein* (1818)లో Dr. Frankenstein మృత దేహాల భాగాలను తీసికొని మనిషివంటి చిత్రాన్ని ఒకటి తయారు చేసినట్టు Mary Shelley ఖ్యాతిగాంచిన సైన్సు కథ నవలులోని సంఘటన. [7]సింహానికి, ఎలుగుబంటికి దానియేలులోని తక్కిన భయంకరమైన మృగానికి దేని నోరు దానికున్నట్టు మనం క్షేమంగా ఊహించవచ్చు. [8]దానియేలు యొక్క నాలుగు జంతువులకు మొత్తంమీద ఏడు తలలున్నాయి. [9]గత సంచికలో, సముద్ర మృగము “క్రీస్తు విరోధియనే” ఒక ప్రత్యేకమైన వ్యక్తి కాదని తీర్మానించాం. “ప్రకటన 3వ పుస్తకంలో ‘క్రీస్తు విరోధి’ మరియు ప్రకటన” ఈ పాఠంలో తాను ఎవరు ఏమైయున్నాడో ఆలోచిస్తున్నాం. [10]దానియేలు 7లోని దర్శనాన్ని వివరంగా చూడడానికి సమయంగాని స్థలంగాని అనుకూలించదు. అయితే కొన్ని పాయింట్లు యిక్కడ సహాయకరంగా ఉండవచ్చు: (1) సింహానికి సంబంధించి వివరాలకు దానియేలు 4:33–36 చూడు. (2) ఎలుగుబంటి “ఒక పార్శ్వమున లేపబడింది” (దానియేలు 7:5) ఎందుకంటె సామ్రాజ్యంలోని ఒక (పారసీకపు భాగం) డామినేట్ చేసింది. (3) చిరుతపులికి నాలుగు తలలున్నాయి – ఎందుకంటె అలెగ్జాండర్ ది గ్రేట్ మరణానంతరం సామ్రాజ్యం నాలుగు ముక్కలుగా విభాగింపబడింది.

[11]లూకా 21:20లోని ప్రభువైన యేసు వారి భాషను సూచిస్తూ, రోము అనేది దానియేలు యొక్క నాల్గవ రాజ్యంగా ఆది క్రైస్తవులు ఆలోచించినట్టు “R. H. Charles అన్నాడు. ... బర్నబా పత్రిక అనే [దైవ ప్రేరేపితం] కాని దానినుండి కొటేషన్ తీయబడింది.” (Hugo McCord, *The Royal Route of Revelation* [Nashville: 20th Century Christian, 1976], 39). ఉనికిలోలేని రాజ్యాన్ని గూర్చి దానియేలు ప్రవచించాడన్న విషయం బైబిలు దైవప్రేరేపితమైనదని నమ్మనివారు, నాల్గవ సామ్రాజ్యం రోమా సామ్రాజ్యమని తలంచరు. బైబిలు దేవుని గ్రంథమని నమ్మేవారికి యిందులో ఏ సమస్యా లేదు. [12]Eddie Cloer, Unpublished lecture notes on Revelation, n.d. [13]James M. Efird, *Revelation for Today* (Nashville: Abingdon Press, 1989), 89. [14]Albert H. Baldinger, *Preaching From Revelation: Timely Messages for Troubled Hearts* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1960), 67. రోమా సామ్రాజ్య చర్చ కొరకు ప్రకటన 1వ పుస్తకంలో “ముఖ్యమైన సూచనలు, ఆశ్చర్యకరమైన గురుతులు” అనే పాఠం చూడు. [15]రోమా సామ్రాజ్యాన్ని గూర్చి క్రొత్త నిబంధన లేఖకులకు “హృదయ మార్పు కలిగినట్టు” కొందరు వ్యాఖ్యానకర్తలు తలంచారు. రోమా ప్రభుత్వాన్ని గౌరవించమని తొలి లేఖకులు ఉపదేశించారు (రోమా 13:1–7; 1 తిమోతి 2:1, 2; 1 పేతురు 2:13–17), కాని రోము హింసించనారంభించడంతో, వారు “తమ మనస్సులను మార్చుకుంటారా?” “హృదయం మార్పు చెందింది” అనడానికి బైబిలు ఆధారమేమీలేదు. మొదటినుండి

చివరివరకు అధికారాన్ని గౌరవించాలనేది క్రొత్త నిబంధన యొక్క ప్రాథమిక ఉపదేశమైయుంది (ఉదాహరణకు, రోమా 13 చూడు). అదే సమయంలో, సంఘర్షణ ఉద్భవించినప్పుడు, "మనుష్యులకంటె దేవునికి లోబడవలసియుంటుంది" (అపొస్తలుల కార్యములు 5:29). [16]11:7ను మనం చర్చించినప్పుడు ("చనిపోదానికి నీవు యిష్టపడుతున్నావా?" అనే పాఠమును ప్రకటన 3వ పుస్తకంలో చూడు.) "అగాధమునుండి వచ్చు క్రూరమృగము" అనే వర్ణన వర్తమాన కాలంలో వాడబడింది – అగాధమునుండి ఆ మృగం వస్తునే ఉంటుందని సూచిస్తుంది. (రోమా సామ్రాజ్యంగా), ఆ మృగం ప్రస్తుత కాలంలో ప్రత్యక్షమైనా, అంతకంటె ఎక్కువనే అది కవర్ చేస్తుంది. 13:1లో కూడా వర్తమాన కాలమే వాడబడింది. ఇక్కడ సముద్రములోనుండి వచ్చిన మృగముగా అది వర్ణింపబడింది. ఏదో యొక అధికారాన్ని సంఘాన్ని ఆటంకపరచడానికి అపవాది ఎల్లప్పుడు వాడుకో చూస్తాడు. [17]ఘటసర్పం యొక్క ఏడు తలలమీద ఏడు రాజ మకుటాలున్నాయి (12:3); మృగానికైతే తన పది కొమ్ములమీద పది రాజ మకుటాలున్నాయి (13:1). రాజ మకుటాలు మారని చోట్లకు ఏ ప్రాముఖ్యత లేకపోవచ్చు. సాతాను తలలపైనున్న రాజ మకుటాలు నిజమైన అధికారాన్ని, మృగము కొమ్ములమీదనున్న రాజ మకుటాలు యివ్వబడిన అధికారాన్ని సూచిస్తున్నట్టు కొందరు వ్యాఖ్యానించారు. [18]17వ అధ్యాయంలో మృగము యొక్క తలలు కొమ్ములకు అధికమైన సింబాలిక్ ప్రాధాన్యత యివ్వబడింది; కాని 13వ అధ్యాయంలో అది ఘటసర్పాన్ని పోలియున్నది నొక్కి చెప్పబడింది. "నీ శత్రువుని ఎరుగు" అనే పాఠమును ప్రకటన 3వ పుస్తకంలో చూడు. [19]KJVలో "seat" అని ఉంది, కాని గ్రీకులో *thronos* అనే రూపముంది. "సాతాను సింహాసనము" 2:13 పెర్గమములో ఉంది, ఆ పట్టణంలో సాతాను ప్రభావం నెలకొనియున్నట్టు అది సూచించవచ్చు – అది పలు విధములుగా తెలుపవచ్చు. 13:2లో "సింహాసనము" అనే పదం ఎక్కువ అర్థంతో వినియోగించబడింది. సాధారణంగా పాప ప్రపంచం మీద సాతాను ఏలుబడిని సూచించవచ్చు. [20]"శక్తి," "సింహాసనము," "అధికారము" అనేవి సన్నిహిత సంబంధం కలిగియున్నాయి. "ఆ ఘటసర్పము తన అధికారాన్ని క్రూరమృగానికిచ్చింది" (4 వ.).

[21]సాధారణంగా, నాలుగు విధాలుగా పేర్కొనడం "ప్రతి ఒక్కరు" అనే భావాన్ని కనుపరచుతుంది. KJVలో మూడు రకాలుగా పేర్కొనబడడమే జరిగింది కాని, చేతిప్రతుల సాక్ష్యం, ప్రకటనలోని మిగతా రుజువు నాలుగు రకాలుగా పేర్కొనడాన్ని యిష్టపడుతుంది. [22]చిరుతపులికి దగ్గర బంధువు చీతా అతి వేగంగా పరుగెత్తే జంతువుగా చెప్పబడింది. [23]"మృగము" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం "అడవి జంతువు" అనే అర్థమిస్తుంది. [24]3వ వచనంలో, "ఒక తల" "తుంచివేయబడింది." కాని 12, 14 వచనాల్లో గాయపరచబడినట్టు చెప్పబడింది. మృగమంతటికి ఈ గాయాన్ని వర్తింపజేయవచ్చు. [25]"తల" అని ఉండాలా లేక "తలలు" అని ఉండాలా చేతిప్రతుల సాక్ష్యం విభాగింపబడింది. "ప్రతి తలమీద దేవదూషణకరమైన పేరు ఉండెను" అని తర్జుమా చేసి NIV ఈ సందిగ్ధాన్ని సర్దుబాటు చేయ ప్రయత్నించింది. [26]William Barclay, *The Revelation of John,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 89. "దేవదూషణ కరమైన పేర్లతో ఆ మృగము నిండియుండెను" అని తరువాత చెప్పబడింది (17:3). అంటే, చక్రవర్తులచే ఉపయోగింపబడిన దేవదూషణకరమైన పేర్లను రోమా సామ్రాజ్యం అంగీకరించినట్టుంది. [27]"That is" ఈ పదాన్ని తర్జుమాదారులు చేర్చారు. [28]"గుడారము" అనే పదం "నివసించు" అనే 6వ వచనంలోని పదం అదే గ్రీకు మూలంనుండి వచ్చింది. NIV చూడు. [29]"పరలోకమందు నివసించేవారు," "దేవుని గుడారము" అనేది పరలోకమును, అక్కడికి వెళ్లిన హతసాక్షులైనవారిని సూచించుచుండవచ్చు. [30]"పరిశుద్ధులు" అంటే "ప్రత్యేకింపబడినవారని" అర్థం.

[31]ఆది క్రైస్తవుల హింసల యొక్క ఉదాహరణలను కొన్నింటిని నీవు యిచ్చియుండవచ్చు. [32]చదువరులకు పరిచయమైన కొన్ని ఉదాహరణలను తెలుపు. [33]డొమిషియన్‌చే కోరబడిన చక్రవర్తి ఆరాధనను ప్రత్యేకించి చర్చించుదాం. [34]Barclay, 94. [35]ఈ గుణ లక్షణం లేఖనంలో పలుమార్లు ప్రస్తావించబడింది (13:12, 14); మృగమును గూర్చిన అతి విశేషమైన సంగతిగా జనులు భావించారు. [36]అనుబంధపు పాఠంలో "నీరో 'తిరిగి బ్రతికాడనే' కట్టుకథను" చూడు. [37]*Apology* 5. Quoted by J. W. Roberts in *The Revelation to John (The Apocalypse),* The Living Word Commentary Series (Austin, Tex.: Sweet Publishing Co., 1974), 109. [38]"ఇయ్యబడెను" అంటే, ఘటసర్పము క్రూరమృగానికి అధికారమియ్యడం అని వాదించవచ్చు (13:2, 4లో ఉన్నట్టు), కాని ఈ ఆలోచనలను తలంచు: (1) ప్రకటన అంతటిలో, పార్ములా దేవుని కార్యాన్ని సూచించడానికి ఉపయోగింపబడింది. (2) ఘటసర్పము చేసేదంతా దేవుడు అనుమతించునదే. "దేవునినుండి తప్ప వేరే అధికారమేదియు లేదు" (రోమా 13:1బి). [39]అనేక తర్జుమాలు చేసేలా, ఆది రచనలో యిది సందేహాస్పదంగా ఉంది. అది హింసించువారికి వర్తింపజేయబడేలా 10ఎ తర్జుమా చేయబడుతుంది. ఈ వచనాన్ని NIV హింసింపబడుతున్నవారికి వర్తించింది. [40]"దేవుని అధికార పూర్వకమైన శాసనంనుండి తప్పించుకునే మార్గమేలేదు" (Barclay, 97).

[41]"సమస్యలను పరిష్కరించడానికి వ్యతిరేకించినవారిని చంపడమే సముద్ర మృగ చర్యయైయుంటుంది. అది మనది కాదు" (Eugene H. Peterson, *Reversed Thunder* [San Francisco: HarperCollins Publishers, 1988], 125). [42]M. Robert Mulholland Jr., *Revelation: Holy Living in an Unholy World,* Francis Asbury Press Commentary, gen. ed. M. Robert Mulholland Jr. (Grand Rapids, Mich.: Francis Asbury Press, 1990), 227. [43]"ఉరుముతున్న డెక్కల ధ్వనులు" అనే పాఠమును ప్రకటన 2వ పుస్తకంలో చూడు. [44]T. F. Glasson, *The Revelation of John,* The Cambridge Bible Commentary on the New English Bible Series (Cambridge, England: Cambridge University Press, 1965), 81. [45]"గతంలో జీవిస్తుండిన సంఘం" అనే పాఠమును ప్రకటన 2వ పుస్తకంలో చూడు. ప్రకటన గ్రంథంలో జీవ గ్రంథానికి సంబంధించిన యితర రెఫరెన్సులు 17:8; 20:12; మరియు 21:27ల్లో కన్పిస్తాయి. [46]ఆది భాషలో, "వధింపబడిన గొఱ్ఱెపిల్ల" అనే ప్రయోగం వాక్యం చివరిలో కన్పిస్తుంది (KJV, NIVలు చూడు). NASB తర్జుమాదారులు "వ్రాయబడిన ... ప్రతి ఒక్కని" తరువాత ఈ ప్రయోగాన్ని పెట్టియుండవచ్చు, దానికి సంబంధించిన 17:8లో, జీవగ్రంథంలో తమ పేర్లు లేనివారిని గూర్చి సూచిస్తుంది. ఈ రెండు లేఖనాలను సమాంతరంగా చేయడం అనవసరం. [47]Owen L. Crouch, *Expository Preaching and Teaching: Revelation* (Joplin, Mo.: College Press Publishing Co., 1985), 237. [48]భవిషత్ నిర్ణయమనేదానిని రుజువు చేయడానికి 8వ వచనం ఉపయోగింపబడింది (కొందరు నరకానికిని, కొందరు పరలోకానికిని వెళ్లునట్టు లోకం పుట్టక ముందే దేవుడు నిర్ణయించినట్టు ఈ సిద్ధాంతం అంటుంది). (1) ఎవరిని రక్షింపగోరితే వారిని రక్షించడానికిని ఎవరిని శిక్షించగోరితే వారిని శిక్షించడానికిని దేవునికి హక్కు ఉన్నట్టు బైబిలు బోధిస్తుంది. (2) ఒక విధమైన వ్యక్తులు (లోబడే విశ్వాసులు) రక్షించబడతారు, ఒక రకమైన వ్యక్తులు (అవిశ్వాసులు) నశించిపోతారు. దాన్ని దాటి వెళ్లి, అతడు రక్షింపబడతాడో లేదో అనేదాని విషయంలో మనుష్యునికి ఏ పాలు లేదనడం – బైబిలు పరస్పర వైరుధ్యమైనదని చెప్పడమే ఔతుంది. ప్రకటనతో సహా, బైబిలు అంతా – ఒకడు యేసును వెంబడించాలో లేదో తన సొంత తీర్మానంమీద ఆధారం చేసుకొంటాడు. [49]ఆ రెండు తెగలను వేరుపరచడానికి వ్యక్తపరచిన మరొక మార్గం 13:6, 8లో కన్పిస్తుంది: పరలోకవాసులున్నారు (13:6) మరియు భూనివాసులున్నారు (13:8). [50]నీవు ఈ పాఠాన్ని ప్రసంగంగా చేసినట్టయితే, వారి పేర్లు జీవగ్రంథములో ఉండేలా నిశ్చయం చేసికోమని నీ శ్రోతలకు చెప్పు. వారు బాప్తిస్మం పొందనట్టయితే, అపొస్తలుల కార్యములు 2ని జ్ఞాపకం చేయి. అక్కడ నమ్మినవారు బాప్తిస్మం పొంది ప్రభువుచే వారు ఆయన సంఘానికి చేర్చబడ్డారు (38, 41, 47 వచనాలు). సంఘము రక్షింపబడిన జనులైనందున, ఆ సంఖ్యతో చేర్చబడినప్పుడు, రక్షింపబడిన జాబితాతో చేర్చబడింది. నీ శ్రోతల్లో కొందరు బాప్తిస్మం పొందినా నమ్మకంగా లేనివారైతే, జీవగ్రంథంలోనుండి పేరు తుడిచివేయబడే పరిస్థితి ఉందని జ్ఞాపకం చేయి (నిర్గమకాండము 32:32; ప్రకటన 3:5), వారు పునరుద్ధరించబడేలా ప్రోత్సహించు (అపొస్తలుల కార్యములు 8:22, 23; యాకోబు 5:16).

[51]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 605. [52]Charles Caldwell Ryrie, *Revelation* (Chicago: Moody Press, 1968), 82-84. [53]నీరో చనిపోలేదని కొందరి నమ్మకం. అతడు మృతులలోనుండి లేపబడతాడనేది మరికొందరి నమ్మకం.

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. 13వ అధ్యాయం యొక్క ప్రాథమిక ఉద్దేశమేమి?
2. వారి దృష్టి చక్కగా నిలుపుకొనునట్లు ప్రతి మృగాన్ని పరిచయం చేసిన తరువాత దేవుడు ఒక ప్రత్యేకమైన గమనికను ఉంచాడని ఈ పాఠం అంటుంది. ఆ రెండు గమనికలను గుర్తించే వచనాలను చూపించు.
3. అపవాది మానవ ఏజెంట్ల ద్వారా పని చేస్తాడని ఈ పాఠం అంటుంది. నేడు సాతాను ఏజెంట్లుగా పని చేసే మనుష్యులను ఉదాహరణగా యివ్వగలమా?
4. దానియేలు 7లోని నాల్గు మృగాలను చర్చించి, ప్రకటన 13లోని సముద్ర మృగంతో అవి ఎలా సంబంధం కలిగి ఉన్నాయో వర్ణించు.

5. యోహాను కాలంలో, సముద్ర మృగము రోమా సామ్రాజ్యం. సముద్ర మృగపు వర్ణనకు ఆ సామ్రాజ్యం ఎలా సరిపోతుంది (ఉదాహరణకు, బలము, ప్రభావము, దూషణ)?
6. భయపెట్టడంతో నిజ క్రైస్తవ్యాన్ని ఆటంకపరచ జూచే ఏ బలానికైనా సముద్ర మృగము ప్రతినిధిగా ఉంటుందని కూడ ఈ పాఠం అంటుంది. తన పనిని కొనసాగించుకొనడానికి అపవాది భయపెట్టడాన్ని యింకను సాధనంగా ఉపయోగించుకుంటాడా?
7. చావుదెబ్బ మానిపోయిందని చర్చించు – దాని అర్థం ఏమైయుంటుంది?
8. "భూలోకమంతా" సముద్ర మృగాన్ని వెంబడించిందా? జనుల గుంపుకు విరోధంగా వెళ్లడం కష్టమా?
9. దేవుడు యింకను సమస్తం వశం చేసికొనియున్నాడు సముద్ర మృగపు కార్య కలాపాలను ఆయన పరిమితి చేశాడనడానికి లేఖనాలు సూచించిన చిట్కాలేవి?
10. 13:10లోని మొదటి వాక్యానికి సంబంధించి ("ఎవడైనను ... చంపబడవలెను"), ఈ పాఠంలో మూడు సాధ్యమైన భావాలు ప్రస్తావించ బడ్డాయి. నీవు దేన్ని కోరుకుంటావు?
11. 13:10 చివర "ఓర్పు," "విశ్వాసము" ప్రస్తావించబడ్డాయి. అపవాదిని ఎదిరించడంలో ఈ లక్షణాలు ఎంత ప్రాముఖ్యమైనవి?
12. జీవగ్రంథమంటే ఏమిటి? ఆ గ్రంథంలో ఒకని పేరు వ్రాయబడడం ప్రాముఖ్యమా?



సముద్ర మృగము (13:1, 2)